Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
TC
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 159 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 14 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# ఎవర్నీ వదిలిపెట్టం..

## లగచర్ల ఘటనపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి..

# స్ట్రాంగ్ వార్నింగ్



- ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజుకున్న మంట ఇంకా రగులుతూనే ఉంది
- అధికారులపై దాడి కేసులో 55 మందిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు
- పులిచర్ల సహా 6 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

3

### కలెక్టర్‌పై దాడి కేసు..19 మందికి

## అసలు భూమే లేదు:ఐజీ



3

**శాసనసభ / హైదరాబాద్ :** లగచర్ల ఘటనలో ఏ1గా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఉన్నారని వికారాబాద్ జిల్లా మల్టీ జోన్ ఐజీ సత్యనారాయణ తెలిపారు.లగచర్ల ఘటనలో మొదట 47 మందిని అదుపులోకి తీసుకున్నామని,వారిలో 16 మందిని రిమాండ్‌కు తరలించామన్నారు.బుధవారం మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. మిగతా వారి కోసం నాలుగు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.

### లగచర్ల ఘటనలో వెలుగులోకి

## సంచలన విషయాలు

**శాసనసభ / హైదరాబాద్ :** ఇటీవల కొడంగల్‌లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టు భూసేకరణను వ్యతిరేకిస్తూ జరిగిన దాడిని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. తెలంగాణలో ఫార్మాసిటీ, పరిశ్రమల స్థాపనకు సంబంధించి భూసేకరణ కోసం దుద్యాల మండలం లక్చెర్ల గ్రామంలో నవంబర్ 11న నిర్వహించిన గ్రామసభలో ఈ ఘటన చోటుచేసుకుంది.



మిగతా »»3లో

## అల్లుడి కంపెనీ కోసం..

### రైతులపై రేవంత్ రెడ్డి దౌర్జన్యాలు..! కేటీఆర్ ధ్వజం

**శాసనసభ / హైదరాబాద్ :** తన అల్లుడి కంపెనీ కోసమే రైతులపై సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ ఆదేశాలతో కొడంగల్ రైతులను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టిన పోలీసులు.. రిమాండ్‌కు తరలిస్తుంటే రైతులు నడవలేకపోయారని కేటీఆర్ తెలిపారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం,



మిగతా »»3లో

## ఫ్రిజ్‌లో కుళ్లిన మటన్, డ్రైనేజ్ పక్కనే కిచెన్ :

### తనిఖీ చేస్తూ షాకైన మేయర్

- హైదరాబాద్ హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మేయర్
- పలు రెస్టారెంట్‌లలో ప్రమాణాలకు దూరంగా చికెన్ నిల్వ చేసి ఉండటంపై ఆగ్రహం
- లక్డీకాపూల్ మొఘల్ రెస్టారెంట్‌లో తనిఖీ చేసిన మేయర్ విజయలక్ష్మి
- కిచెన్ అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం

3లో



## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయి:

3



## నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..?

3



## మీ ఇళ్ల జోలికి రాం - ఆ కాలనీ వాసులకు హైడ్రా చీఫ్ రంగనాథ్ హామీ

- అంబర్‌పేటలో బతుకమ్మకుంట పునరుద్ధరణ పనులు
- చెరువుకు పూర్వవైభవం తీసుకొస్తామని రంగనాథ్ వెల్లడి
- ఇళ్ల జోలికి హైడ్రా రాదని రంగనాథ్ హామీ

మిగతా »»3లో




# తల్లి ఆస్తిలో కూతురికి హక్కు లేదు.. హైకోర్టు కీలక నిర్ణయం..!



హైకోర్టు కొత్త తీర్పు కూతుళ్లకు పెద్ద షాక్ ఇచ్చింది. ఆస్తి హక్కు విషయంలో చట్టపరమైన సరిహద్దులు స్పష్టం చేస్తూ తీర్పుని ఇచ్చింది.ఆస్తి యాజమాన్యం ఇంకా హక్కుల విషయంలో తరచు ఫ్యామిలీల్లో వివాదాలు వస్తుంటాయి. ఆ గందరగోళాన్ని పరిష్కరించేలా తండ్రి ఆస్తి పిల్లల వారసత్వ హక్కుల గురించి కొన్ని కీలక నిర్ణయాలు వెల్లడించింది. తల్లి ఆస్తిలో కూతురికి ఎలాంటి హక్కు ఉండదని స్పష్టం చేసింది. ఆస్తి హక్కు సంబందిత చట్టలపై అవగాహన లేకపోవడం పై ఫ్యామిలీస్ లో ఒక రకమైన గందరగోళాన్ని సృష్టిస్తాయి. చట్టం యొక్క అపార్థాలు భిన్నమైన వివరాల వల్ల ఈ పరిస్థితులు కోర్టుకి వెళ్లేలా చేస్తాయి.తాజాగా ఒక కేసులో తల్లి ఆస్తికి సంబందించి కూతురు, ఆమె భర్త ఆస్తి హక్కు కోసం హైకోర్టుని ఆశ్రయించారు. కేసు పరిశీలించిన వారు తమ పేరిట ఉన్న ఆస్తి తప్ప ప్రత్యేకమైన హక్కులు ఉండదని స్పష్టం చేసింది. ఢిల్లీలో శాస్త్రి నగర్ లో 85 ఏళ్ల వృద్ధురాలు 1985 లో ఆస్తిలో కొంత భాగం వాడుకునేందుకు కూతురికి ఇచ్చింది. ఐతే ఇప్పుడు ఆ ఆస్తి తమదే అంటూ వారు కోర్టుని ఆశ్రయించారు. ఐతే తల్లి ఆస్తిపై ఆమె అనుమతిలేనిదే ఆ ఆస్తి ఎవరికి చెందదని కోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు ఇన్నాళ్లు ఆమె ఇంట్లో ఉన్నందుకు కోర్టు తిరిగి కూతురు అల్లుడికి ఆమెకు నెల నెల 10వేలు ఇవ్వాలని నిర్ణయించింది.స్త్రీ ప్రత్యేక హక్కులో భాగంగా భర్త లేదా వారసత్వ ఆస్తి తల్లి ఇష్టానుసారంగా ఇవ్వడమే తప్ప అది కూతురికి వారసత్వంగా వచ్చే అవకాశం లేదు. ఆ ఆస్తి మీద ఆమెకే పూర్తి యజమానత్వం ఉంటుంది. ఈ తీర్పు ప్రకారం కూతురు అల్లుడు వారి కుటుంబ సంబణాల కారణంగా ఆస్తిపై ఆటోమెటిక్ హక్కులు వారసత్వంగా పొందరని స్పష్టం చేసింది.

# ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్ పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు..

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ లో దాఖలు చేసిన పిటిషన్ పై వాదనలు ముగిశాయి.ఇరువురి తరపు వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. వీరంతా ఎన్నికల తర్వాత కాంగ్రెస్ చేరారు. వారు హస్తం పార్టీలో చేరడంపై పలువురు బీఆర్ఎస్ నేతలు వ్యతిరేకించారు.వారి అనర్హత వేటు వేసేలా స్పీకర్ ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాల్ చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి




డివిజన్ బెంచ్ కు వెళ్లారు. కోర్టులకు స్పీకర్ కు ఆదేశాలు జారీ చేసే అధికారం లేదని పిటిషన్ లో పేర్కొన్నారు. దీనిపై న్యాయస్థానం ఇరు వర్గాల వాదనలు విన్నది. తీర్పు రిజర్వ్ చేసింది.కోర్టు తీర్పు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వస్తే వారంతా సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ ముగ్గురే కాకుండా చాలా మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేరారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీ హస్తం గూటికి చేరారు. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోర్టు తీర్పు ఇస్తే వీరంతా అయోమయంలో పడే అవకాశం ఉంది. ఒక వేళ వీరికి అనుకూలంగా తీర్పు వస్తే మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీని వీడే అవకాశం ఉంది. ప్రస్తుతం హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీలో చేరారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ నేతలే పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టు వెళ్లడం ఏమిటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఒక పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే మరో పార్టీలో చేరడం సరైంది కాదని ప్రజాస్వామ్య వాదులు చెబుతున్నారు. ఈ పనులు బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఏ పార్టీ చేసినా తప్పేనని వివరిస్తున్నారు. అయినప్పటికీ పార్టీలు మాత్రం తమ తీరును మార్చుకోవడం లేదు.

# తేనెలో ఈ పొడిని కలపండి... కొండను కూడా పిండిని చేస్తారు

పిప్పలి అంటే తెలుగులో పిప్పళి లేదా మాగం పసుపు అని పిలవబడే ఒక ఔషధ మొక్క. దీని పొడిని ఆయుర్వేదంలో ప్రత్యేకంగా ఉపయోగిస్తారు, ఎందుకంటే ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.పిప్పలి పొడిని తేనెతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. ఇది ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, జీర్ణ సమస్యలు, మరియు రోగనిరోధక వ్యవస్థను బలపరచడంలో సహాయపడుతుంది.పిప్పలి ఒక సాంప్రదాయిక ఆయుర్వేద మూలిక, దీనిలో పిపెరిన్ అనే క్రియాశీల పదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శ్వాస సంబంధిత సమస్యలను తగ్గించడం వంటి లక్షణాలు కలిగి ఉంటుంది. తేనె అనేది ఒక సహజ మధుర పదార్థం, దీనిలో పుష్కలంగా ఆంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కఫాన్ని తగ్గించి శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## పిప్పలి పొడిని తేనెతో కలిపి తీసుకునే ప్రయోజనాలు

**1. శ్వాస సంబంధిత సమస్యలకు ఉపశమనం**

పిప్పలి పొడి మరియు తేనె కలిపిన మిశ్రమం శ్వాస సంబంధిత సమస్యలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. దీని వల్ల కఫం, ముక్కులో రంధ్రాల సంశ్లేషణ తగ్గుతుంది. ఇది ఆస్తమా, బ్రాంకైటిస్, సర్ది, దగ్గు వంటి సమస్యలకు సహాయపడుతుంది.

**2. జీర్ణక్రియకు సహాయం**

పిప్పలి జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. దీనిని తేనెతో కలిపి తీసుకుంటే శరీరంలో గ్యాస్ సమస్యలు తగ్గుతాయి మరియు శరీరానికి తేలికగా జీర్ణమయ్యే ఆహారంగా మారుతుంది. ఇది అల్పాహార లేదా భోజనానంతరం తీసుకుంటే మంచిది.

**3. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది**

పిప్పలి పొడిలోని పిపెరిన్, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నిరోధించడంలో, వైరల్ ఇన్ఫెక్షన్లను నియంత్రించడంలో ఉపయోగపడుతుంది. తేనెతో కలిపి తీసుకోవడం వలన శరీరంలో ఉన్న హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడం సులభంగా జరుగుతుంది.



**4. శరీరంలో కొవ్వు కరిగింపునకు సహాయపడుతుంది**

పిప్పలి మరియు తేనె కలిపిన మిశ్రమం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ తీసుకుంటే శరీర బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది. ప్రత్యేకంగా, ఇది శరీరంలోని అధిక కొవ్వును కరిగించి, జీర్ణక్రియను సరిచేసి, శరీర బరువును తగ్గించడంలో సహాయపడుతుంది.

**5. ఎముకల ఆరోగ్యానికి మేలు**

పిప్పలి పొడిని తేనెతో తీసుకోవడం వలన ఎముకల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఇది ఎముకల దృఢత్వాన్ని పెంపొందించడంలో, ఎముకలకు సంబంధించిన నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

**6. రక్త శుద్ధి**

పిప్పలి పొడి రక్తాన్ని శుద్ధి చేస్తుంది, శరీరంలో విష పదార్థాలను తొలగించడంలో ఉపయోగ పడుతుంది. తేనెతో కలిపి తీసుకోవడం వలన రక్తం శుద్ధి చేయబడుతుంది మరియు గుండె ఆరోగ్యానికి మేలు కలిగిస్తుంది.

**తీసుకునే విధానం**

పిప్పలి పొడిని ఒక చిన్న చిటికెడు (పదార్థం దాదాపు 1/4 టీ స్పూన్) తీసుకుని, దాన్ని ఒక టీస్పూన్ తేనెతో కలిపి తీసుకోవాలి. ఉదయాన్నే ఖాళీ కడుపున ఈ మిశ్రమాన్ని తీసుకోవడం శ్రేయస్కరం. దీనిని రోజూ తీసుకోవడం వలన మంచిన ఫలితాలు లభిస్తాయి, అయితే డాక్టర్ లేదా ఆయుర్వేద నిపుణుని సలహా తీసుకోవడం మంచిది. కానీ పిప్పలి అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణ సమస్యలు లేదా నడుము నొప్పి వంటి సమస్యలు కలుగవచ్చు, కాబట్టి దీనిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి.గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలు దీనిని తీసుకోవాలంటే వైద్య సలహా తీసుకోవడం మంచిది.

# ఇవి ఆరోగ్యానికి వరం లాంటివి.. చేపలు తినకుండానే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పొందవచ్చు.. ఎలాగో తెలుసుకోండి..

మన శరీరానికి అవసరమైన పోషకాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఒకటి.. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు, శరీర నిర్మాణానికి చాలా అవసరం.. ఒమేగా 3 రక్తపోటును తగ్గిస్తుంది, రక్తంలో ట్రైగ్లిజరైడ్‌లను తగ్గిస్తుంది..రుమటాయిడ్ వ్యాధిలో కీళ్ల వాపును తగ్గిస్తుంది..మెదడు, కళ్ళ పనితీరును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. చిత్తవైకల్యం, డిప్రెషన్, ఆస్తమా, మైగ్రేన్, మధుమేహాన్ని నివారించడంలో, తగ్గించడంలో సహాయపడుతుంది..గుండె సమస్యలనును నివారించ డంలో సహాయపడుతుంది. అయితే.. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కొన్ని రకాల చేపలు, విత్తనాలు, గింజలు.. మీకు మరింత ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పొందడానికి సహాయడతాయి.. సాధారణం గా.. సాల్మన్, మాకేరెల్, ట్యూనా, సార్డిన్ వంటి చేపలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి.. అయితే ప్రతి ఒక్కరికీ కొవ్వు చేపలను తినడం సాధ్యం కాదు.. కాబట్టి శాఖాహారం తినే వారు ఏమి చేయాలి..? ఈ పోషకాన్ని పొందడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఒమేగా



-3 కొవ్వు ఆమ్లాలను పొందగల శాఖాహార ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే శాఖాహారాలు..**

సోయాబీన్: సోయాబీన్‌ను ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి తింటారు.. కానీ ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి.. ఇది గుండెను రక్షించడంలో సహాయపడుతుంది.. ఎముకలు కూడా బలపడతాయి.చియా విత్తనాలు: చియా విత్తనాలు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్.. ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ ఉత్తమ మొక్కల ఆధారిత వనరులలో ఒకటి. ఇది మెదడు ఆరోగ్యానికి చాలా అవసరం.. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.వాల్‌నట్: శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి శీతాకాలంలో వాల్‌నట్‌ను ఎక్కువగా తింటారు. ఇది ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌ల మధ్య అద్భుతమైన సమతుల్యతను అందిస్తుంది. వాల్‌నట్‌లను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.అవిసె గింజలు: అవిసెగింజలను ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ అని పిలువబడే ఒమేగా -3 కొవ్వు ఆమ్లం.. అద్భుతమైన మూలంగా పరిగణిస్తారు. ఇది మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బులను కూడా నివారిస్తుంది. ఇది కాకుండా, జుట్టు, చర్మ సౌందర్యాన్ని ప్రోత్సహిస్తుంది.

# ఇప్పుడు ఆ ఇద్దరు అఫీసర్లపైనే చర్చంత..! అక్కడామె.. ఇక్కడ ఈమె.. ఇద్దరికి ఒకే పోస్టింగ్!

**శాసనసభ / హైదరాబాద్ :** ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ ఆ ఇద్దరు మహిళ అఫీసర్ల గురించే..! మామూలుగా ఇద్దరు వేరు వేరుగా పోస్టింగ్‌లో ఉంటేనే వార్తల్లో ఉంటారు. అలాంటిది ఇద్దరు ఒకే పోస్టింగ్‌లో ఉంటే అసలు ఆ టాపిక్ ఇంకా జనాల నోళ్లలలో కిచిడి అయిపోదు..! ఇప్పుడు అలానే ఉంది తెలుగు రాష్ట్రాల్లోని ఆ ఇద్దరు మహిళ సినియర్ ఐఏఎస్‌ల గురించి.. ఇంతకఈ ఏమైంది అనుకుంటున్నారా..! స్మితా సబర్వాల్, అమ్రపాలి కాటా ఇద్దరు డైనమిక్ అఫీసర్లు.. ఎక్కడ పని చేసినా తమదైన స్టైల్ లో మార్క్ ను చూపించుకుంటున్నారు. ఎవరి స్టైల్ లో వాళ్లు దూసుకుపోయే వాళ్లే.. తెలంగాణలో ప్రదాన పోస్టుల్లో పని చేసిన వీరిద్దరికీ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. స్మితా సబర్వాల్ 2001 ఆల్ ఇండియా సివిల్ సర్విసేస్ అధికారి. తెలంగాణ ఏర్పడక ముందు పలు జిల్లాలలో కలెక్టర్‌గా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. మెదక్ కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఆ తర్వాత సీఎం కేసిఆర్ తన టీంలోకి తీసుకోవడం, ఏకంగా సీఎం సెక్రటరీగా సుదీర్ఘ కాలం పని చేశారు స్మితా. పదేళ్ల పాటు ఆ పోస్ట్ లోనే ఉన్నారు. అయినా ప్రజల్లో తనకంటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ రావడంతో తనకు అంతగా ప్రాధాన్యత లేని ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ భాధ్యతలు చూస్తున్నారు. అమ్రపాలి సైతం తెలంగాణలో పనిచేశారు. ఆమె బాధ్యతలు నిర్వహించిన ప్రతి చోట తనకంటూ కలెక్టర్ ఉండాగానే ట్రెక్కింగ్ వెళ్లడం, ట్రెండి థింగ్స్ తో ట్రెండింగ్ అఫీసర్ గా పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత



జీహెచ్ఎంసీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారు. కానీ ఆ తర్వాత కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులతో తెలంగాణ నుండి రీలివ్ అయి ఏపీలో జాయిన్ అయ్యారు అమ్రపాలి.**ఇప్పుడు ఆ ఇద్దరికి ఒకే పోస్టింగ్!** ఇద్దరికీ ఒకే పోస్టింగ్ ఏలా సాధ్యమవుతుంది అని ఆలోచిస్తున్నారా అవును.. ఇద్దరు కూడ సోషల్ మీడియాలో, పబ్లిక్ లో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్నావాళ్లే.. ఇద్దరికి సోషల్ మీడియాలో లక్షల్లో పాలోవర్స్ ఉన్నారు. ఏపీలో రిపోర్ట్ చేసిన అమ్రపాలికి టూరిజం ఎండీగా నియమించింది అక్కడి ప్రభుత్వం. సేమ్ టైంలో తాజా జరిగిన ఐఏఎస్ ల బదిలీల్లో స్మితా సబర్వాల్ కు టూరిజం సెక్రటరీగా భాధ్యతలు అప్పజెప్పింది తెలంగాణ సర్కార్. దీంతో నిత్యం ప్రజల్లో, సోషల్ మీడియా యాక్టివ్ గా ఉండే ఇద్దరు అఫీసర్లు సేమ్ భాధ్యతలు ఇవ్వడం ఇప్పుడు హట్ టాఫిక్ గా మారింది. తమ ట్రెండీథింక్స్ తో టూరిజాన్ని మరింత పరుగులు పెట్టిస్తారని ఆందురు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఇద్దరు డిస్కషన్ ఇప్పుడు స్టార్ట్ అయింది. టూరిజంలో ఇద్దరు మహిళ అధికారుల పాత్ర ఏలా ఉండబోతుంది అనే క్యూరియాసిటి మొదలైంది. చూడాలి మరీ ఆ ఇద్దరు ఎలా రాణిస్తారో..!

# ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ తింటే అంతే సంగతులు..!



పైనాపిల్ పండు తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే పైనాపిల్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొందరికి పైనాపిల్ ఆనారోగ్య సమస్యలు కూడా తెచ్చి పెడుతుంది. పైనాపిల్ పండులో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయి. చాలా మంది ఈ పండులో ఉన్న తీపి మరియు పుల్లని రుచిని ఇష్టపడతారు. అలాగే, ఇది విటమిన్ సి ఖనిజాల యొక్క అద్భుతమైన మూలంగా పరిగణిస్తారు. పైనాపిల్‌లోని బ్రోమెలైన్ ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.పైనాపిల్ పండులో విటమిన్ బి6, ఫోలేట్, మాంగనీస్, కాపర్, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉన్నాయని, ఈ పండును తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే.. పైనాపిల్ తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు న్నప్పటికీ, కొంత మంది మాత్రం దానికి దూరంగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. పైనాపిల్ తీసుకోవ డం ద్వారా వారి సమస్యలు తీవ్రమవుతాయి. ముఖ్యం గా రాత్రి పూట పైనాపిల్ తినడం మంచిది కాదు.రోజుకు విటమిన్ సి గరిష్ట పరిమితి 200 మి.గ్రా. కిడ్నీ సమస్యలు ఉన్నవారికి విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం హానికరం.కాబట్టి కిడ్నీలు పాడవకుండా కాపాడుకోవాలంటే మితంగా తీసుకోవడం మంచిది.

# టిఫిన్‌ను స్కిప్ చేస్తున్నారా.? ఈ సమస్యలు తప్పవంటున్న నిపుణులు

ఈ రోజుల్లో హైపర్‌టెన్షన్ అనేది చాలా సాధారణ సమస్య. ఈ సమస్య ఇప్పుడు వృద్ధుల్లోనే కాదు యువతలో కూడా పెరుగుతోంది. అనారోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం మొదలైనవి దీనికి ప్రధాన కారణాలు.అయితే జీవనశైలిని మెరుగు పరచుకోవడం ద్వారా దీన్ని చాలా వరకు నియంత్రించ వచ్చని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే గుండెపోటు వచ్చే అవకాశం ఉంది.అధిక రక్తపోటును నియంత్రించడానికి, మీరు మీ జీవనశైలిని మార్చుకోవడం ద్వారా దానిని తగ్గించవచ్చు. అతి ముఖ్యమైన విషయం అల్పాహారం. ఇది మీ రక్తపోటును నేరుగా ప్రభావితం చేస్తుంది. అల్పాహారం రోజులో అత్యంత ముఖ్యమైన భోజనం. తాజా అధ్యయనం ప్రకారం, అల్పాహారం తీసుకోని వారికి అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌ను ఎప్పుడూ స్కిప్ చేయకూడదని నిపుణులు



సూచిస్తున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు ఇప్పటికే అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే పోషకమైన అల్పాహారం తీసుకోవాలి. ఆరోగ్యకరమైన అల్పాహారం తినడం వల్ల మీ గుండె మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది మీ రక్తపోటును కూడా మెరుగుపరుస్తుంది. అల్పాహారం తీసుకోని వారికి గుండెజబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని



నిపుణులు చెబుతున్నారు. అల్పాహారం మానేసే పురుషులకు గుండెపోటు వచ్చే ప్రమాదం 27 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. అల్పాహారం మానేసిన పురుషులకు గుండెపోటు, ఊబకాయం, అధిక రక్తపోటు, బయోకొలెస్టెరోలేమియా మరియు మధుమేహం వచ్చే అవకాశం ఉంది. దీని వల్ల మరణాలు కూడా సంభవిస్తున్నాయి.

# పేద రైతులతో మాట్లాడాల్సిన సీఎం తన విధిని మరిచాడని విమర్శ

**శాసనసభ / హైదరాబాద్ :** అయ్యా, రేవంత్ రెడ్డి గారూ... ఢిల్లీ, కేరళ, మహారాష్ట్ర పర్యటనలు ఆపి, కొంచెం ప్రజా సమస్యలపై దృష్టి సారించండి అంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.స్వయంగా మీ సొంత నియోజకవర్గం కొడంగలే కొలిమిలా మారిందని రాసుకొచ్చారు. మీ అసమర్థత, ప్రతీకారధోరణి, అనాలోచిత నిర్ణయాల వల్ల అధికారుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 19,000 ఎకరాలు సేకరించి ఉంచినప్పటికీ... మళ్లీ వేలాది ఎకరాలు అదనంగా ఫార్మాకు ఎందుకు సేకరిస్తున్నారో... ప్రజలకు, రైతులకు చెప్పాలన్నారు.వారికి సమాధానం చెప్పకుండా అమాయక



అధికారులను మానవ కవచంగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొడంగల్ ఘటనలో దాడికి గురైన అధికారుల పట్ల తమకు సానుభూతి ఉందన్నారు. అయితే పేదరైతులతో నేరుగా మాట్లాడాల్సిన సీఎం అతను తన విధిని మరిచాడన్నారు.అమాయక అధికారులు ఘటనాస్థలికి వెళ్లి... పేద రైతుల ఆగ్రహానికి గురయ్యేలా చేశాడని మండిపడ్డారు.ఇది సీఎం బాధ్యతారాహిత్యం అన్నారు. వేలాది ఎకరాలు ఉన్న మీకే దానగుణం లేనప్పుడు రెక్కాడితే గానీ డొక్కాడని... భూమినే నమ్ముకున్న పేద బంజారాలు భూమిని ఎలా ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. వాళ్లకు మీ ఫార్మా కంపెనీలో ఏమైనా భాగస్వామ్యం ఇస్తారా?

శాసనసభ తెలుగు దినపత్రిక



## లగచర్ల పర్యటనకు ఎంపీ డీకే అరుణ.. అడ్డగించిన పోలీసులు



**శాసనసభ / హైదరాబాద్ :** భాజపా ఎంపీ డీకే అరుణ లగచర్ల పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. లగచర్ల వెళ్తుండగా పూడూరు మండలం మన్నెగూడ వద్ద పోలీసులు డీకే అరుణను అడ్డుకున్నారు.ఆమె కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్తుంటే అడ్డుకోవడమేంటని పోలీసులపై మండిపడ్డారు. దీంతో అక్కడి నుంచే వికారాబాద్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతో డీకే అరుణ ముందుకు వెళ్లేందుకు అనుమతించారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని లగచర్లలో అధికారులపై దాడి ఘటన గురించి కలెక్టర్‌తో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు

## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయి: మల్లు భట్టివిక్రమార్క

లగచర్లలో కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలదన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలని, అందుకే పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.ఫార్మా సిటీ కోసం భూమి కోల్పోతున్న రైతుల బాధను తాము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు అమాయక గిరిజనులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడికి ఉసిగొల్పారని మండిపడ్డారు. కలెక్టర్, అధికారులపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు.దాడులు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఉందన్నారు. తెలంగాణకు పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేనట్లుగా ఉందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులపై దాడులు చేస్తే వెనక్కి తగ్గుతామని భావిస్తున్నారేమో... కానీ అలా జరగదని స్పష్టం చేశారు. వారి కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? అని ప్రశ్నించారు. ఉద్యమం సమయంలో కూడా అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని ఆరోపించారు.

## అల్లుడి కంపెనీ కోసం.. రైతులపై రేవంత్ రెడ్డి దౌర్జన్యాలు..! కేటీఆర్ ధ్వజం

రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.రైతులకు మెడికో లీగల్ పరీక్షలు వెంటనే చేయాలి.. ప్రభుత్వ వ్యవస్థ మీద నమ్మకం లేదు కాబట్టి ప్రైవేట్ డాక్టర్లతో పరీక్షలు నిర్వహించాలని మేజిస్ట్రేట్‌ను కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి సోదరుడు తన్ని తీసుకుంటామని రైతులను బెదిరించిన ఆడియో ఉంది. ఫార్మా విలేజ్ వద్దని కొడంగల్ రైతులు సీఎం ను, మమ్మల్ని, బీజేపీ వాళ్లను కూడా కలిశారు. కొడంగల్ రగలుతుండటానికి ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాలోచిత నిర్ణయాలే కారణం. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన చందంగా ఉంది ఈ ప్రభుత్వం తీరు అని కేటీఆర్ మండిపడ్డారు.సొంత నియోజకవర్గంలో రైతులు అరెస్ట్ అవుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లాడు. జాతీయ కాంగ్రెస్ నేతలకు తాబేదారుగా వ్యవహరిస్తూ ఇక్కడ పాలన గాలికి వదిలేశాడు. పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయలేదు కిడ్నాప్ చేశారు. ఆయనేమైనా బందిపోటా? భూసేకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, పేద బీసీల భూములను రేవంత్ రెడ్డి తన అనుచరులు, కుటుంబ సభ్యులకు ఇచ్చి రియల్ ఎస్టేట్ దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొడంగల్‌లో ఇంటర్నెట్‌ను బంద్ పెట్టారు. అసలు ఇంటర్నెట్ బంద్ చేయటానికి వీలు లేదు. ఏ విధంగా పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేస్తారు. రైతులను లాక్కొని అర్ధరాత్రి పూట అరెస్ట్ చేశారు. ఇంట్లో వేడుకలు, కార్యక్రమాలు ఉన్నప్పటికీ రైతులను అరెస్ట్ చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారు. ఇది పేదలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం. ఇది ఊరికే నేను చెప్పటం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి అల్లుడికి చెందిన మ్యాక్స్ బీఎన్ కంపెనీ విస్తరణ కోసమే రైతుల భూములను తీసుకుంటున్నారు. అన్నం శరత్ అనే వ్యక్తి కూడా ఉన్నాడు. ఆయన మెడికవర్ హాస్పిటల్ ఓనర్. మెడికవర్ హాస్పిటల్ ఓవర్ అన్నం శరతే. ఆయన అల్లుడు, రేవంత్ రెడ్డి అల్లుడు ఇద్దరు ఒకే సంస్థలో డైరెక్టర్లు. వాళ్లిద్దరి కోసమే ఫార్మా విలేజ్ పేరుతో అక్రమాలు చేసేందుకు ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నాడు. బెంగళూరులోనూ మెడికవర్ హాస్పిటల్‌ను అక్కడి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రారంభించారని కేటీఆర్ గుర్తు చేశారు.

## నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..?

నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..? అని బీజేపీ ఎంపీ డీకె అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ లగచర్ల పర్యటనలో ఉద్రిక్రత వాతావరణం నెలకొంది.లగచర్ల కు వెళుతున్న డీకే అరుణను మన్నెగూడ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..? అని మండిపడ్డారు. నేను ఎంపీనీ.. నేను ఏ తప్పు చేశానని అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి వల్లే జిల్లాలో లా & ఆర్డర్ సమస్య వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వెళ్తున్నామని అన్నారు. తాను నా నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందన్నారు. తన సొంత నియోజకవర్గంలో లా & ఆర్డర్ కంట్రోల్ చేసుకోలేక పోయారన్నారు.మేము ఏమైనా లా & ఆర్డర్ బ్రేక్ చేసే పని ఏమీ చేయడం లేదని క్లారిటీ ఇచ్చారు. కలెక్టర్ ను కలుస్తామని అపాయింట్మెంట్ ఉందన్నారు. సీఎం రెవంత్ రెడ్డి వల్ల లా & ఆర్డర్ ప్రాబ్లం వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయండి అని కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వెళ్తే లా & ఆర్డర్ ప్రాబ్లమ్ రాదా..? అని పోలీసులకు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అన్నను పంపిస్తారు.. ఎంపీగా నేను వెళ్లకూడదా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేక్కడి దౌర్జన్యం.. రాష్ట్రంలో ఎంపీగా నా నియోజకవర్గంలో నేను పర్యటించొద్దా..? అన్నారు. తాను స్టేషన్ లోకి ఎందుకు వస్తాను, నేనేం తప్పు చేశానని భీష్మించుకుని రోడ్డుపై బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు సముదాయించిన అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో ఎంపీ డీకే అరుణ మాట్లాడారు. ఘటన జరిగిన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## తెలుసుకొని మాట్లాడు.. హరీష్ రావుపై జీవన్ రెడ్డి ఫైర్



**శాసనసభ / హైదరాబాద్ :** హరీష్ రావు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన జగిత్యాల అభివృద్ధి ఉమ్మడి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలిచిందని క్లారిటీ ఇచ్చారు.ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్ ల ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. ధాన్యం సేకరణలో గత ఖరీఫ్ కంటే ముందంజలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుకు వడ్డీ కట్టడానికి మళ్ళీ అప్పులు చేయాల్సి వస్తుందన్నారు.ప్రభుత్వం మూసి ప్రక్షాళన అవశ్యకత ను గుర్తించి మూసి ప్రక్షాళన మొదలు పెట్టారని తెలిపారు. మూసి ప్రక్షాళన లో నిర్వసితుల కు న్యాయం చేసిన తర్వాతే మూసి ప్రక్షాళన మొదలు పెడుతామన్నారు. ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు చేసిన రుణమాఫీ కేవలం వడ్డీ మాఫీగానే మిగిలిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏక కాలంలో రూ.18000 కోట్లతో రైతుల కు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. రుణమాఫీ కాని రైతులకు ఈనెల చివరిలో పూర్తిగా రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు.హరీష్ రావు పై విప్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. సాంకేతిక కారణలతో రైతు రుణమాఫీలో కొంత జాప్యం జరిగిందన్నారు. రుణమాఫీ కాని రైతుల సమస్య గురించి సీఎం దృష్టి కి తీసుకెళ్ళామన్నారు. హరీష్ రావు ఎక్కడికి రమ్మంటావు.. 65 వేల కుటుంబలకు రుణమాఫీ చేసామన్నారు. జిల్లా అభివృద్ధి, రైతు రుణమాఫీలో తెల్చుకుందామా ఎక్కడికి రమ్మంటావో చెప్పు హరీష్ రావు అని సవాల్ విసిరారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఒక్క రైతు నైన పరామర్శించారా? అని ప్రశ్నించారు. డబ్బుల సంచుల సంస్కృతి మాది కాదు.. మీ మామ కేసీఆర్ ది హరీష్ రావు అన్నారు. హరీష్ రావుకు 70 ఎంఎం చూపిస్తా అన్నారు. ధర్మపురిలో పూజలు, యాగాలు చేసిన కేసీఆర్.. 500 కోట్లు కేటాయిస్తాను అని అన్నావు ధర్మపురి అభివృద్ధికి ఏం అయ్యిందని ప్రశ్నించారు.

## దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనకాడం..



**శాసనసభ / హైదరాబాద్ :** దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనకాడమని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఫోన్ టాపింగ్ కేసులో ఎవరినీ వదిలిపెట్టమన్నారు. చట్ట ప్రకారం అందరూ శిక్ష అనుభవిస్తారని తెలిపారు. మల్లన్న సాగర్ నిర్మాణం కోసం దళితులు, బీసీ లపై కేసులు పెట్టించింది గత ప్రభుత్వం అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. కలెక్టర్ పై జరిగిన దాడి విషయంలో కేసీఆర్ స్పందించాలి, బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. పోలీసుల విచారణ కొనసాగుతోందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి.. దీని వెనక కేటీఆర్, మాజీ ఎంఎల్ఏ లు ఇంకా ఎంత పెద్ద వారున్నా వదిలిపెట్టమన్నారు. జైల్ కు వెళ్తే సానుభూతి కోసం చిల్లర రాజకీయాలకు బీఆర్ఎస్, కేటీఆర్ పాల్పడుతున్నారని తెలిపారు. జైల్ కు వెళ్ళకుండా రక్షణ కోసమే కేటీఆర్ ఢిల్లీ కి వెళ్లినట్లు తెలుస్తోందన్నారు. దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనకాడం అన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారం రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పత్తి కొనుగోలు విషయంలో కేంద్ర మంత్రులు మాట్లాడటం లేదన్నారు. బీజేపీ, కేంద్ర మంత్రుల తీరు చూస్తుంటే.. బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్నట్లు ఉందన్నారు.

## లగచర్ల ఘటన భారాసకు అంటగట్టే యత్నం: మాజీ మంత్రి సబిత



**శాసనసభ / హైదరాబాద్ :** లగచర్ల ఘటనను భారాసకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో సబిత ఫిల్మ్‌నగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు."వికారాబాద్ జిల్లా లగచర్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి బాధాకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ దాడి భారాస చేయించిందని అంటగట్టే ప్రయత్నం జరుగుతోంది. నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే మా పార్టీ సైలెంట్ అవుతుందనిఅనుకుంటున్నారు.అరెస్ట్‌లకు భయపడం.. ప్రజా గొంతుకగా ఉంటాం. ఫార్మా సిటీపై ప్రభుత్వానికే స్పష్టత లేదు.సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలి" అని సబిత అన్నారు. పట్నం నరేందర్‌రెడ్డి సతీమణి శ్రుతి మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు కేబీఆర్ పార్కులో వాకింగ్‌కు వెళ్లామని.. పోలీసులు అక్కడే ఆయన్ను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు.

## మీ ఇళ్ల జోలికి రాం - ఆ కాలనీ వాసులకు హైడ్రా చీఫ్ రంగనాథ్ హామీ

ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా తన పంథాను మార్చింది. అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకుండానే జలవనరుల్ని పునరుద్ధరించేందుకి రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ప్రజల్లో నెలకొన్న అపోహలు దూరం చేసేందుకు హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంటకి పూర్వవైభవం తెచ్చే దిశగా చర్యలు చేపట్టింది. స్వయంగా కమిషనర్ రంగనాథ్ బతుకమ్మకుంటను సందర్శించి కూల్చివేతలు ఉండవని భరోసా ఇవ్వడంతో పాటు రెండునెలల్లో బతుకమ్మ కుంటకు పునరుజ్జీవం తీసుకువస్తామని స్పష్టం చేశారు.రూటు మార్చిన హైడ్రా : హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతతో సంచలనంగా మారిన హైడ్రా కొత్తదారిని ఎంచుకుంది. చెరువులు, కుంటల ప్రాంతంలో ఎలాంటి కూల్చివేతలు చేయకుండానే పునర్జీవం కల్పించేందుకు కార్యాచరణ సిద్ధంచేసింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంటను సందర్శించారు. ఆ కుంట ఆక్రమణలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందిపై తరచూ ఫిర్యాదులు రావడంతో స్పందించిన రంగనాథ్ పునరుద్దరణ పనులకు శ్రీకారం చుట్టారు.రెండు జేసీబీలతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది బతుకమ్మకుంటను చదును చేయడం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బతుకమ్మకుంటను ఆనుకొని జీవిస్తున్న వీకర్స్ సెక్షన్ కాలనీ వాసులతో మాట్లాడిన ఆయన ప్రజల ఇళ్లను కూల్చబోమని హామీ ఇచ్చారు. కోర్టు వివాదంలో ఉన్న బతుకమ్మ కుంటపై న్యాయనిపుణుల బృందం పోరాటం చేస్తోందని తెలిపారు. సుమారు రెండున్నర కోట్లతో పునరుద్దరణ పనులు చేపట్టి రెండు నెలల్లోనే బతుకమ్మ కుంటకు పూర్వవైభవం తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.హైడ్రా కమిషనర్ రాకతో స్థానికుల హర్షం : 1962-63 లెక్కల ప్రకారం సర్వే నెంబర్ 563లో బతుకమ్మకుంట బఫర్‌జోన్‌తో కలిపి మొత్తం 16.13ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. తాజా సర్వే ప్రకారం 10 ఎకరాలకు పైగా స్థలం కబ్జాకి గురికావడంతో ప్రస్తుతం 5.15 ఎకరాలకే పరిమితమైందని అధికారులు తేల్చారు. చెత్తాచెదారం, భవన నిర్మాణ వ్యర్థాలతో నింపడం వల్ల బతుకమ్మకుంట కుంచించుకుపోయి ఆనవాళ్లు కోల్పోయింది.ముళ్ల చెట్లతో చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. వర్షం పడితే వరద నీరు చెరువులోకి వెళ్లే మార్గంలేక బస్తీలన్ని జలమయంగా మారుతున్నాయి. దోమలు, పాముల బెడద ఎక్కువడంతో బస్తీవాసులు ఇబ్బంది పడుతున్నారు. హైడ్రా కమిషనర్ రాకతో హర్షం వ్యక్తం చేసిన స్థానికులు బతుకమ్మకుంటను త్వరగా పునరుద్దరణ చేయాలని హైడ్రా చేసే పనికి ఆటంకం కలిగించబోమని చెబుతున్నారు.అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకుడు : బతుకమ్మకుంట భూమిపై స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అది ప్రభుత్వభూమి కాదని, తనదేనని తెలిపారు.

( మొదటి పేజీ తరువాయి )

## ఎవర్నీ వదిలిపెట్టం.. లగచర్ల ఘటనపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. స్ట్రాంగ్ వార్నింగ్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొండంగల్‌లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజుకున్న మంట ఇంకా రగులుతూనే ఉంది.. కలెక్టర్ సహా పలువురు అధికారులపై దాడి ఘటనలో ఓ పక్క అరెస్టులు జరుగుతున్నాయి.అటు.. రైతులు కూడా పోరుబాట ఆపేదే లేదంటూ చెప్తున్నారు. భూసేకరణ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ ఉద్రిక్తంగా మారడానికి కారణాలేంటనే దానిపై విచారణ జరుగుతోంది.సోమవారం లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కేసులో 55 మందిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వారిని పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లగచర్ల, రోటిబండ, పులిచర్ల సహా 6 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ముందు జాగ్రత్తగా ఆయా గ్రామాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై సీరియస్ అయ్యారు. కలెక్టర్‌పై దాడి చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. దాడులకు ప్రోత్సహించేవారిని కూడా వదిలిపెట్టబోమన్నారు. దాడి చేసిన వారికి అండగా ఉన్న వారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి వారైనా ఉచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. అధికారులను చంపాలని చూస్తున్న వారిని బీఆర్ఎస్ ఎలా సమర్థిస్తుందని మండిపడ్డారు. అమృత్ టెండర్లపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవమని, అభ్యంతరాలు ఉంటే లీగల్‌గా ఫైట్ చేయండని అన్నారు. సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేకి అల్లుడని అన్నారు. గవర్నర్ అనుమతి రాగానే పలువురిపై చర్యలు ఉంటాయని అన్నారు.

## కలెక్టర్‌పై దాడి కేసు.. వారిలో 19 మందికి అసలు భూమే లేదు: ఐజీ

"అధికారులను తప్పుదోవ పట్టించిన సురేశ్‌పై గతంలో కేసులున్నాయి. ఉన్నతాధికారులపై దాడి చేసిన వారిలో 19 మందికి అసలు భూమే లేదు. కొందరికి భూమి ఉన్నా.. భూసేకరణ పరిధిలోకి రాదు. ఈ కేసుకు సంబంధించి మరికొందరిని అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. నిందితులు హైదరాబాద్ పరిసరాల్లో ఉన్నట్టు గుర్తించాం. చాలామంది రైతులను విచారించి వదిలిపెట్టాం" అని ఐజీ సత్యనారాయణ తెలిపారు.పట్నం నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలులగచర్లలో ఉన్నతాధికారులపై దాడి ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్ర పన్నారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. కేటీఆర్, భారాస ముఖ్యనేతల ఆదేశాలతోనే దాడికి వ్యూహరచన చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనలో కీలకంగా వ్యవహరించిన సురేశ్‌కు తరచూ ఫోన్ చేసినట్లు నరేందర్ రెడ్డి అంగీకరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు తెలిపారు. నరేందర్‌రెడ్డిని బుధవారం కొడంగల్ కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు.

## లగచర్ల ఘటనలో వెలుగులోకి సంచలన విషయాలు

అధికారులపై గ్రామస్తులు దాడి చేయడంతో సమావేశం హింసాత్మకంగా మారింది. అధికార ప్రకటనలో తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శశాంక్ గోయెల్, సెక్రటరీ జయేష్ రంజన్ ఇలాంటి హింస ప్రభుత్వ అధికారులు తమ విధులను నిర్వర్తించకుండా అడ్డుకోబోమని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్థులు కర్రలు, రాళ్లు రువ్వడంతో ఘర్షణ జరిగినట్లు సమాచారం. అయితే.. తాజాగా లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాడి ఘటనలో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు వెల్లడించారు. సురేష్, సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదికలో పేర్కొన్నారు. 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని తేల్చిన కలెక్టర్ నివేదికలో తెలిపారు.

## ఫ్రిజ్‌లో కుళ్లిన మటన్, డ్రైనేజ్ పక్కనే కిచెన్ - తనిఖీ చేస్తూ షాకైన మేయర్

మేయర్ విజయలక్ష్మి హైదరాబాద్‌లోని పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు హోటల్స్, రెస్టారెంట్లలో ప్రమాణాలకు దూరంగా చికెన్ నిల్వచేసి ఉండటంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆమె లక్డీకాపూల్‌లోని మొఘల్ రెస్టారెంట్ తదితర చోట్ల తనిఖీలు చేశారు. కలుషిత ఆహారం ఉందంటూ మేయర్ హోటల్ యాజమాన్యం, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మొఘల్ రెస్టారెంట్ హోటల్‌లో కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ప్రమాణాలు పాటించకుండా మాంసం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ఆహార భద్రత చట్టాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డ్రైనేజీ పైపులైన్ పక్కనే కిచెన్ ఉండటమేంటని ప్రశ్నించారు. కిచెన్‌లో ఉన్న ఆహార పదార్థాలు, మాంసం నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా తక్షణమే ఆ రెస్టారెంట్‌ను మూసివేయాలని అధికారులకు సూచించారు. నాణ్యత లేని ఆహారాన్ని, కల్తీ చేసి విక్రయిస్తున్న రెస్టారెంట్లు, హోటల్స్, వీధి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవని మేయర్ విజయలక్ష్మి హెచ్చరించారు.ఆహార భద్రతలో చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేయవద్దని ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆహార భద్రతా అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మేయర్, నగరంలో ఇటీవల వెలుగు చూసిన ఘటనపై చర్చించారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి : హోటళు ,, రెస్టారెంట్లు, స్ట్రీట్ వెండర్స్ విక్రయించే తినుబండారాలలో కల్తీ లేకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తనిఖీల సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ వద్దని మేయర్ ఆదేశించారు. ఫుట్ పాత్‌లపై తినుబండారాల స్టాళ్లను ప్రత్యేకంగా తనిఖీలు చేయాలన్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆహార పదార్థాల విక్రయదారులందరికీ ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నారు. లేని వారందరూ ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం అడిషనల్ కమిషనర్ పంకజ, ఆహార భద్రతా అధికారి మూర్తిరాజ్, పలువురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి ఖైరతాబాద్, లక్డీకాపూల్, మాసబ్ ట్యాంక్, బంజారాహిల్స్ లోని రెస్టారెంట్లు, హోటళ్లలో మేయర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

TELANGANA SHASANA SABHA
శాసనసభ
గురువారం 14 నవంబర్ - 2024

# కడప దర్గాకు రామ్‌చరణ్.. ఎప్పుడంటే?



నటుడు రామ్‌చరణ్ కడప దర్గా ను సందర్శించనున్నారు.దర్గాలో నిర్వహించనున్న 80వ నేషనల్ ముషాయరా గజల్ ఈవెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ నెల 18న ఈ వేడుక జరగనుంది. ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనులతో బిజీగా ఉన్నారు రామ్ చరణ్. శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 10న విడుదల కానుంది. ఇటీవల రిలీజైన టీజర్ అభిమానుల్లో మరిన్ని అంచనాలు పెంచింది. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, నవీన్ చంద్ర, అంజలి తదితరులు కీలక పాత్రలు పోషించారు. మరోవైపు కొత్త సినిమా #RC16 (వర్కింగ్ టైటిల్) కోసం సన్నద్ధమవుతున్నట్టు కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియా పోస్ట్ పెట్టారు చరణ్. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు తెరకెక్కించనున్న ఆ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్.

# 'చాలా బాధగా ఉంది'.. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమాపై రష్మిక ఎమోషనల్ పోస్ట్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 కోసం తెలుగు ఆడియెన్స్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పుష్ప 2 నుంచి గ్లింప్స్, టీజర్, సాంగ్స్ రిలీజ్ చేయగా ఊహించని రెస్పాన్స్ వచ్చింది.ఇక ఈనెల 17వ తేదీన ట్రైలర్ కూడా రిలీజ్ చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తాజాగా ఈ హీరోయిన్ రష్మిక మందన్న పుష్ప 2 పై ఒక క్రేజీ అప్డేట్ ఇచ్చింది. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించి డబ్బింగ్ పూర్తి చేసినట్లు ఈ పోస్టులో తెలిపిందీ అందాల తార. తన డబ్బింగ్ ఫోటోలను షేర్ చేస్తూ 'ఫన్, గేమ్స్ పూర్తైపోయ్యాయి. వర్క్ లో బిజీ అయ్యాను! పుష్ప ది రూల్ షూటింగ్ దాదాపుగా పూర్తైపోయింది. ఫస్టాఫ్ డబ్బింగ్ పనులు కూడా కంప్లీట్ చేశాను. ఇప్పుడు సెకండాఫ్ కోసం డబ్బింగ్ చెబుతున్నాను. ఫస్టాఫ్ సూపర్బ్ గా ఉంటుంది. ఇక సెకండాఫ్ అంతకు మించి ఉంటుంది. ఇది మాటల్లో చెప్పలేను. మీరు కచ్చితంగా మైండ్ బ్లోయింగ్ ఎక్స్ పీరియెన్స్ ను అందుకుంటారు. ఈ చిత్రాన్ని మీకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. అదే సమయంలో పుష్ప 2 షూటింగ్ పూర్తి అవుతున్నందుకు బాధగా ఉంది' అని రాసుకొచ్చింది రష్మిక.ప్రస్తుతం రష్మిక మందన్నా షేర్ చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. అల్లు అర్జున్ ఫ్యాన్స్ రష్మిక పోస్టుని వైరల్ చేస్తూ పుష్ప 2 ఓ రేంజ్ లో ఉండనుందని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక పుష్ప 2 డిసెంబర్ 5న గ్రాండ్ గా ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. దీంతో ప్రమోషన్స్ కూడా స్పీడ్ అందుకున్నాయి. నవంబర్ 17న బిహార్ రాజధాని పాట్నాలో ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. అలాగే మరో ఏడు నగరాల్లో భారీ ఈవెంట్స్ నిర్వహిస్తామని మూవీ యూనిట్ తెలిపింది.

# 18 ఏళ్ల తర్వాత హిట్ కాంబో రిపీట్.. అనిల్ రావిపూడి స్పెషల్ అప్‌డేట్



వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక స్పెషల్ అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. దాదాపు 11 ఏళ్ల తర్వాత ప్రముఖ సంగీత దర్శకుడు రమణ గోగుల ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నారని తెలిపింది.సంగీత దర్శకుడు, సింగర్‌గా రమణ గోగులకు టాలీవుడ్‌లో మంచి పేరు ఉంది. 'తమ్ముడు', 'బద్రి', 'జానీ', 'లక్ష్మి', 'యోగి' వంటి చిత్రాలకు ఆయన మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయా చిత్రాల్లో ఆయన ఆలపించిన పలు పాటలు కూడా సినీ ప్రియులను ఎంతగానో అలరించాయి. 2013లో విడుదలైన 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', '1000 అబద్ధాలు' చిత్రాల తర్వాత ఆయన సినీ రంగానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 11 ఏళ్ల తర్వాత ఆయన మరోసారి గాయకుడిగా తన గాత్రాన్ని వినిపించనున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం'లో స్పెషల్ సాంగ్ పాడనున్నారు. ఈవిషయాన్ని తెలియజేస్తూ అనిల్ రావిపూడి పోస్ట్ పెట్టారు. సుమారు 18 ఏళ్ల తర్వాత వెంకటేశ్, రమణ గోగుల హిట్ కాంబోలో పాట రానుందని తెలిపారు.'భగవంత్ కేసరి' తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిదే. ముక్కోణపు క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఈ సినిమాలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. టాకీ పార్ట్ కూడా మొదలుపెట్టేశారు. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. రాజేంద్రప్రసాద్, సాయికుమార్ తదితరులు నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఇది విడుదల కానుంది.

# ఆర్జీవీకి నోటీసులు.. పోసానిపై కేసు నమోదు.. శ్రీరెడ్డిపై ఫిర్యాదు.



ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో ఈనెల 10న దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై ఫిర్యాదు నమోదు కావడం.. ఏపీలో సోషల్ మీడియా రగడను కొత్త మలుపు తిప్పేసింది.మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు మేరకు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు. ఈనెల 19న విచారణకు హాజరుకావాలంటూ వర్మకు నోటీసులు వెళ్లాయి. ఎస్ఐ శివరామయ్య ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ హైదరాబాద్‌లోని వర్మ ఆఫీసుకు వెళ్లి స్వయంగా నోటీసులు హ్యాండోవర్ చేశారు. వ్యూహం ప్రమోషన్‌లో భాగంగా సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్, బ్రహ్మణిపై అభ్యంతరకర పోస్టులు పెట్టారన్నది వర్మపై నమోదైన అభియోగం.ఎన్నికలకు ముందు, టీజర్ ట్రైలర్లతోనే సంచలనం సృష్టించిన మూవీ వ్యూహం. అప్పట్లో ఆ విడుదల ఆపాలంటూ కోర్టును కూడా ఆశ్రయించింది టీడీపీ. ఈ సెన్సార్‌ను తెలంగాణా హైకోర్టు రద్దు చేసినా, డివిజన్ బెంచ్‌లో వర్మ సవాల్ చేయడంతో మరోసారి మీద రివ్యూ జరిగింది. బెంగుళూరు సెన్సార్‌బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడంతో థియేటర్లలో రిలీజైంది.గుంటూరు జిల్లా తుళ్లూరులో కూడా RGV మీద కేసు నమోదైంది. రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు ఫిర్యాదు మేరకు FIR నమోదు చేశారు పోలీసులు. ఈ కేసులోనూ నోటీసులిచ్చే అవకాశం ఉంది. దేనిమీదైనా.. ట్విట్టర్‌లో తనదైన స్టయిల్‌గా రియాక్టవడం వర్మకు అలవాటు. కానీ.. ఏఐ వీడియోలతోనో, అమెరికా ఎన్నికల ఫలితాల మీదో టైమ్‌పాస్ చేస్తున్నారు తప్ప.. తనమీద నమోదౌతున్న కేసుల పరంపరపై వర్మ ఖాతాల్లో చిన్న ప్రస్తావనైనా లేకపోవడం ఆసక్తికరంగా మారింది. పోలీసు కేసుల్ని తేలిగ్గా తీసుకుంటారని, వీలైతే ఎంజాయ్ చేస్తారని చెబుతున్నారు ఆయన ఫాలోయర్లు.నటుడు, రచయిత పోసాని కృష్ణమురళిపై కూడా ఏపీలో కేసు నమోదైంది. విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై ఫిర్యాదు చేశారు జనసేన నాయకులు. 2021 సెప్టెంబర్‌లోనూ, 2024 ఏప్రిల్‌లోనూ వైసీపీ కార్యాలయం వేదికగా పవన్ కళ్యాణ్‌పై పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తూ.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ చేశారు. పోసాని మాటల్ని వైసీపీ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో పెట్టి.. పవన్‌కల్యాణ్ ప్రతిష్టను దెబ్బతీశారన్నది కంప్లయింట్ సారాంశం. ఐపీసీ సెక్షన్ 153, 153a, 354a, 505 క్లాజ్ 1, క్లాజ్ c, క్లాజ్ 2 ప్రకారం వర్మపై కేసు నమోదైంది. కానీ.. తాను పవన్ కల్యాణ్‌పై తప్పుడు వ్యాఖ్యలేమీ చేయలేదని, తాను చెప్పినవన్నీ నిజాలేనని రియాక్టయ్యారు పోసాని.కానీ.. పవన్‌నుద్దేశించి పోసాని దారుణమైన పదజాలంతో పరుషంగా మాట్లాడారని వాదిస్తోంది జనసేన.

# తమన్నా గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ..

తమన్నా టాలీవుడ్ లో దాదాపు అగ్రయంగ్ హీరోల నుంచి.. సీనియర్ హీరో చిరంజీవి లాంటి వారి సరసన కూడా నటించి ఆకట్టుకుంది.. ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోల అందరి సరసన నటించి మెప్పించింది.. గతంలో ఎన్ని సినిమాలు చేసిన కూడా హ్యాపీ డేస్ సినిమా మంచి టాక్ ను అందించింది. ఆ తర్వాత ఎన్నో బ్లాక్ బాస్టర్ సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. ఇక తాజాగా తమన్నా గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఓ హీరో తమన్నాను ఘోరంగా అవమానించాడని ఓ వార్త చక్కర్లు కొడుతుంది. అది ఎవరో ఒకసారి తెలుసుకుందాం..ప్రస్తుతం తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది. త్వరలోనే విజేయ్, తమన్న పెళ్లి చేసుకోనున్నారు. ఈ క్రమంలో తమన్నా ఫస్ట్ క్రష్ కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ గా మారింది. ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ లవ్ గురించి మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు లవ్ బ్రేకప్ అయిందని ఆ ప్రేమ ఫెయిల్ అవ్వడంతోనే ఇప్పుడు ఇంకో లవ్ అన్నట్లు చెప్పింది. ఆ ఇంటర్వ్యూ వీడియో వైరల్ అవ్వడంతో తమన్నా ఖాతాలో ఇన్ని లవ్ స్టోరీలు ఉన్నాయా అని ఆమె ఫ్యాన్స్ తెగ ఫీల్ అవుతున్నారు. ఇక ఈమె ఆ ఇంటర్వ్యూలో ఏమి చెప్పిందో ఇప్పుడు ఒకసారి చూద్దాం..గతంలో తమన్న తన ఫ్రెండ్ అన్న నే లవ్ చేసిందట. అదే విషయాన్ని ఆ అబ్బాయికి చెప్తే.. తమన్నా తన చెల్లి ఫ్రెండ్ కావడంతో.. తనను కూడా చెలిలాగే భావించేవాడట. నువ్వు నా చెల్లి లాంటి దానివని తమన్నతోనే చెప్పాడట. ఇది విన్న తమన్నాకు మైండ్ బ్లాక్ అయ్యిందట.. ఈ లవ్ స్టోరీ ఆమె ఫిఫ్త్ క్లాసులో జరిగిందని చెప్పింది. ఆ తర్వాత ఓ స్టార్ హీరోతో ప్రేమాయణం నడిపిందట.. ఆయన నువ్వు నాకు ఫ్రెండ్ వి మాత్రమే అని షాక్ ఇచ్చాడట.. తమన్నా లాంటి అమ్మాయి ప్రపోజ్ చేస్తే ఎగిరి గంతేయ్యాల్సింది పోయి అలా అన్నాడేంటి అని షాక్ అవుతున్నారు. ఇది నిజంగానే తమన్నాకు ఘోర అవమానమే అని అంటున్నారు ఫ్యాన్స్..ఇకపోతే సౌత్ సినిమాలకు దూరమైన ఈ మిల్కీ బ్యూటీ.. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమాయణం నడిపిస్తుంది. త్వరలోనే విజేయ్, తమన్న పెళ్లి చేసుకోనున్నారు. వీరిద్దరి పెళ్లి త్వరలోనే జరుగుతుందని గత కొన్ని రోజులు గా వార్తలు వినిపిస్తున్నాయి. దానికి సంబందించిన గుడ్ న్యూస్ మాత్రం ఇప్పటి చెప్పలేదు. త్వరలోనే పెళ్లి ఫిక్స్ చేసుకున్నారని తెలుస్తుంది. దీనిపై అనౌన్స్ మెంట్ కూడా ఇవ్వనున్నారని టాక్..



# ఉత్కంఠ పోరు.. టీమ్‌ఇండియా విజయం



సెంచూరియన్: ఉత్కంఠ పోరులో భారత్ దే విజయం. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20లో టీమ్ ఇండియా 11 పరుగుల తేడాతో నెగ్గింది.తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. తిలక్ వర్మ (107: 56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (50: 25 బంతుల్లో 5 సిక్స్‌లు, 3 ఫోర్లు) విశ్వరూపం చూపిన వేళ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసింది. మార్కో యాన్సెన్ (54బీ 16 బంతుల్లో 5 సిక్స్‌లు, 4 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (41బీ 22 బంతుల్లో 4 సిక్స్‌లు, ఒక ఫోర్) దంచికొట్టారు. ఆ జట్టుకు చివరి ఓవర్లో 25 పరుగులు అవసరం కాగా 13 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, వరుణ్ చక్రవర్తి 2, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో భారత్ 2-1 తేడాతో సిరీస్‌లో ముందంజ వేసింది. నాలుగో (చివరి) టీ20 శుక్రవారం జొహన్నెస్‌బర్గ్ వేదికగా జరగనుంది.లక్ష్యఛేదనలో సఫారీలు వికెట్లు పడుతున్నా దూకుడుగానే ఆడారు. రికెల్‌టన్ (20), రిజా హెండ్రిక్స్ (21), మార్‌క్రమ్ (29), ట్రిస్టన్ స్టబ్స్ (12) పరుగులు చేయడంతో 10 ఓవర్లకు సౌతాఫ్రికా 84/4 స్కోరు చేసింది. తర్వాత క్లాసెన్.. డేవిడ్ మిల్లర్ (18)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వరుణ్ చక్రవర్తి వేసిన 14 ఓవర్లో క్లాసెన్ హ్యాట్రిక్ సిక్స్‌లతోపాటు ఓ ఫోర్ బాదాడు. కాసేపటికే హార్దిక్ బౌలింగ్‌లో మిల్లర్ భారీ షాట్ ఆడగా.. బౌండరీ లైన్ వద్ద అక్షర్ గాల్లోకి ఎగిరి అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. తర్వాత వచ్చిన యాన్సెన్ ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో చెలరేగాడు. రవి బిష్ణోయ్ వేసిన 17 ఓవర్‌లో చివరి రెండు బంతులను యాన్సెన్ స్టాండ్స్‌లోకి పంపాడు. అర్ష్‌దీప్ వేసిన 18వ ఓవరర్‌లో క్లాసెన్.. తిలక్ వర్మకు చిక్కాడు. హార్దిక్ వేసిన 19వ ఓవర్‌లో యాన్సెన్ విశ్వరూపం ప్రదర్శించి 26 పరుగులు రాబట్టాడు. వరుసగా 4, 6, 4, 2, 6, 4 బాదాడు. అర్ష్‌దీప్ వేసిన చివరి ఓవర్‌లో యాన్సెన్ భారీ షాట్ ఆడగా.. బౌండరీ లైన్ వద్ద తిలక్ వర్మ క్యాచ్ అందుకోలేకపోయాడు. దీంతో అది సిక్సర్‌గా మారి హాఫ్ సెంచరీ (16 బంతుల్లో) పూర్తి చేసుకున్నాడు. అతడు తర్వాతి బంతికే ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడంతో భారత్ విజయం ఖాయమైపోయింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు తొలి ఓవర్లోనే షాక్ తగిలింది. తొలి మ్యాచ్‌లో సెంచరీ చేసిన సంజు శాంసన్ వరుసగా రెండో సారి డకౌట్ అయ్యాడు. యాన్సెన్ బౌలింగ్‌లో రెండో బంతికే బౌల్డ్ అయ్యాడు. అనంతరం అభిషేక్ శర్మతో జట్టు కట్టిన తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. వీరిద్దరూ సఫారీలను ఊచకోత కోశారు. పోటీపడీ సిక్స్‌లు, ఫోర్లు బాదారు. దీంతో 8.1 ఓవర్లలోనే భారత్ 100 పరుగులు దాటింది. 24 బంతులో అర్ధశతకం చేసిన అభిషేక్ శర్మ.. 8.4 ఓవర్ల వద్ద స్టంప్ ఔట్ అయ్యాడు. తర్వాతి ఓవర్‌లోనే కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (1) ఔటయ్యాడు. 32 బంతుల్లో అర్ధశతకం చేసిన తిలక్ వర్మ.. అనంతరం హార్దిక్ (18)తో కలిసి విరుచుకుపడ్డాడు. 15వ ఓవర్‌లో కేశవ్ మహరాజ్ బౌలింగ్ వరుసగా 4,6,4 కొట్టిన తిలక్.. ఆ తర్వాతి ఓవర్‌లో రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టాడు.ఈ క్రమంలో 19వ ఓవర్ ఐదో బంతికి తిలక్ ఫోర్ బాది టీ20ల్లో తొలి సెంచరీ (51 బంతుల్లో) చేశాడు. చివరి ఓవర్లో యాన్సెన్ తిలక్‌ను ఔట్ చేయడమే కాకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కేవలం 4 పరుగులే ఇచ్చాడు. అరంగేట్రం ఆటగాడు రమణ్‌దీప్ సింగ్ (15బీ 6 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. ఎదుర్కొన్న తొలి బంతినే అతడు సిక్సర్‌గా మలిచాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహరాజ్, సిమోలన్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా..యాన్సెన్ ఒక వికెట్ తీశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025.. పీసీబీ నిర్ణయానికే పాక్ ప్రభుత్వం మద్దతు..!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని పాకిస్థాన్ నిర్వహిస్తుందా? వేరే దేశానికి అతిథ్య హక్కులు వెళ్లిపోతాయా? అనేది ఇప్పుడందరి మదిలో ఉన్న సందేహం.ఎందుకంటే పాక్‌కు భారత్ వెళ్లడం అసాధ్యం. హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించాలని ఇప్పటికే పీసీబీకి ఐసీసీ సూచించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం అందుకు ససేమిరా అని పట్టుదల ప్రదర్శిస్తోంది. ఇదే విషయాన్ని తమ ప్రభుత్వానికి కూడా నివేదించింది. తాజాగా వస్తున్న వార్తల ప్రకారం పాక్ ప్రభుత్వం కూడా పీసీబీకి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆతిథ్యమిస్తే.. ఒక్క మ్యాచ్ కూడా బయట దేశాల్లో నిర్వహించొద్దని స్పష్టం చేసినట్లు సమాచారం. స్వదేశంలోనే టోర్నీ మొత్తం జరగాలని పాక్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది."మా ప్రభుత్వం నుంచి మాకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఒక్క మ్యాచ్ కూడా బయటకు వెళ్లేందుకు అనుమతించే ప్రసక్తే లేదు. మేం ఇప్పటికే మా వైఖరి చెప్పాం. భారత్ నిర్ణయం ఏంటో మాకు ఐసీసీ తెలియజేసింది. ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించే హక్కులు మాకే ఉన్నాయి. పాక్ ఆవల ఒక్క మ్యాచ్‌ను కూడా నిర్వహించం" అని పీసీబీ వర్గాలు తెలిపాయి.ఒకవేళ ఇదే పట్టుదలతో పీసీబీ ఉంటే మాత్రం ఐసీసీ హోస్ట్ అవకాశాన్ని మరో దేశానికి అప్పగిస్తుందని వార్తలు వస్తున్నాయి. భారత్ లేకుండా మెగా టోర్నీ నిర్వహిస్తే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని పాక్‌తోపాటు ఐసీసీకీ తెలుసు. భారత్ - పాకిస్థాన్ (%×చీణ జం ౯ూఖ%) జట్ల మధ్య మ్యాచ్‌ను చూసేందుకు ప్రపంచంలోని క్రికెట్ అభిమానులు భారీగా ఆసక్తిగా చూపిస్తారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పంపించిన ముసాయిదా షెడ్యూల్‌లోనూ దాయాది జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. బీసీసీఐ తమ దేశానికి రాకపోవడానికి సరైన కారణం చెబుతూ రాతపూర్వక వివరణ ఇవ్వాలని ఈ లేఖలో పీసీబీ పేర్కొంది.

# రూ.45 కోట్లతో దక్కించుకోవడం కష్టమే.. బిగ్ టాస్క్ అదే: ఆకాశ్ చోప్రా



ఇప్పటికే రిటెన్షన్ వ్యవహారం ముగిసింది. రైట్ టు మ్యాచ్ ఆప్షన్ కొన్ని జట్లకు ఉంది. అయితే, వేలం ముగిసిన తర్వాత అందుకు అవకాశం ఉంటుంది. పంజాబ్ కింగ్స్ వద్ద అత్యధికంగా రూ.110 కోట్ల సొమ్ము ఉండగా.. రాజస్థాన్ వద్ద తక్కువగా రూ.41 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తంతోనే ఆయా ఫ్రాంచైజీలు తమ స్క్వాడ్‌లను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. పర్సును రూ.120 కోట్లకు పెంచినా.. రిటెన్షన్ కోసం సగటున రూ.70 కోట్ల వరకు ఆయా జట్లు ఖర్చు చేశాయి. ఈ క్రమంలో నాణ్యమైన భారత క్రికెటర్లను మిగిలిన సొమ్ముతో దక్కించుకోవడం చాలా కష్టమని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు."సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్ద కేవలం రూ.45 కోట్లు మాత్రమే ఉన్నాయి. రిటైన్ చేసుకునే క్రమంలో విదేశీ ఆటగాళ్లు పాట్ కమిన్స్ (రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్ (రూ.14 కోట్లు), హెన్రిచ్ క్లాసెన్ (రూ. 23 కోట్లు) కోసం భారీగా వెచ్చించింది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918

Jai DURGA BHAVANI BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamijal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 14 నవంబర్ - 2024 || పేజీలు : 4

# ఏసీబీ కి చిక్కిన నిర్మల్ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ ఎం.ఏ ఫకీర్ ఖాన్

**నర్సంపేట.శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** ఫిర్యాదుదారునికి సంబందించిన ఆర్డర్‌లను క్రమబద్ధీకరించడానికి,వరంగల్ లో గల పురపాలక పరిపాలనా ప్రాంతీయ సంచాలకుల నుండి అనుమతులు పొందడం కోసం, అధికారిక సహాయం అందించడానికి ఫిర్యాదిదారుని నుండి 15 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు పట్టుబడిన నిర్మల్ పురపాలక కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, ఇంచార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎంఏ. షకీర్ ఖాన్.



# బాలికల స్వీయ రక్షణ శిక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** మంచాల మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఆత్మవిశ్వాసంతోపాటు అత్మ రక్షణకు కరాటే,జూడో, నాంచాక్, కట్ కరాటే, ఫైట్ కరాటే, ఆర్చరీ శిక్షణ, యోగ ,సెల్ఫ్ డిఫెన్స్ తదితర మెలకువలతో శిక్షణ కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ తో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ విద్యార్థుల సౌకర్యార్థం 50 నాంచాక్ సామాగ్రిని తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే సంఘటనలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మ రక్షణ శిక్షణకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని, మూడు నెలల కాలం శిక్షణ ఉంటుందని, విద్యార్థినిలు శ్రద్ధగా నేర్చుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# నర్సింహులు గూడెం లో సగర

## ఉపర సంఘం కమిటీ ఏర్పాటు

**నాంపల్లి నవంబర్ 13 (శాసనసభ న్యూస్):** నాంపల్లి మండలం నర్సింహులగూడెం గ్రామంలో సగర ఉప్పర సంఘం ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బల్గురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, మాజీ కోశాధికారి నేర్లకంటి దయసాగర్, పెండెం వెంకటేష్ సాగర్ హాజరై నూతన సగర సంఘం కమిటీలను గ్రామ బంధువుల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నర్సింహులగూడెం గ్రామ సగర సంఘం అధ్యక్షుడుగా గంట రాజు సాగర్, ప్రధాన కార్యదర్శిగా బల్గురి చంద్రశేఖర్ సాగర్, కోశాధికారిగా గొల్లూరి జనార్దన్ సాగర్, సగర సంఘం మహిళా అధ్యక్షురాలుగా బల్గురి చిన్న యాదమ్మ సాగర్,ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి లలిత సాగర్, కోశాధికారిగా బల్గురి సునీత సాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బల్గురి లక్ష్మయ్య సాగర్, బల్గురి అంజయ్య సాగర్,సత్తయ్య సాగర్, వెంకటయ్య గొల్లూరి వెంకటేష్ సాగర్, రాసాల ఆంజనేయులు సాగర్, బల్గురి జయమ్మ సాగర్,జంగమ్మ సాగర్,కలమ్మ సాగర్, రాములమ్మ సాగర్,గ్రామ పెద్దలు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# నాయకుడిగా ఎదగాలంటే

## సామాజిక సేవ చేయాలి

- ఉదయం నుండి సాయంత్రం వరకు తాగే వాళ్ళ లిస్టు రెడీ చేయండి
- పగటిపూట తాగుడుకు అలవాటైన వారిని డి అడిక్షన్ సెంటర్స్‌కి తరలించాలి
- నాతో సహా గ్రామ మండల నాయకులు ఆదర్శంగా ఉండాలి : కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చండూర్ నవంబర్ 13 (శాసనసభ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో ఈ నెల 15వ న జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆహ్వానించారు నారాయణపురం మండల చిల్లాపురం గ్రామ నాయకులు. ఈ సందర్భంగా గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన తదితర అంశాలపై కొద్దిసేపు చర్చించారు.నాయకుడిగా ఎదగాలనుకునేవారు సమాజ సేవ చేయాలని సూచించారు. మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారా అనే విషయాలకు సంబంధించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మద్యానికి బానిసైన వాళ్ళ లిస్ట్ రెడీ చేయాలని, అవసరమైతే వారిని డి అడిక్షన్ సెంటర్ కి తరలించాలన్నారు. ప్రజా సేవ చేయాలనుకునే వ్యక్తులు పలువురికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.





# ప్రభుత్వ తీరు వల్లే లగచర్ల రచ్చ: డీకే అరుణ



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ తీరు వల్లే లగచర్ల ఘటన చోటు చేసుకుందని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. లగచర్లలో 144 సెక్షన్, శాంతిభద్రతల సమస్య ఎందుకొచ్చిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నప్పుడు రైతులకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఒప్పించి ప్రాజెక్టులు తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. వికారాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను బుధవారం కలిసిన ఆమె.. లగచర్ల ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడు తూ ఇప్పటికైనా సీఎం లగచర్లకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలని, వారు కోరుకునే పరిహారం అందించి ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. పరిశ్రమలను ఎవరూ అడ్డుకోరని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిశ్రమలు రావద్దన్నారు. అనంతరం లగచర్లకు వెళ్తున్న ఎంపీ అరుణను మన్నెగూడ వద్ద చెన్‌గోముల్ పోలీసులు అడ్డుకున్నారు. దాంతో బీజేపీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డాక్టర్ లేక.. పశు వైద్యశాల మూత

## చింతపట్లలో పశు వైద్యశాల వైద్యుడు పోస్టును వెంటనే భర్తీ చేయాలి

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నకుమల్ల కృష్ణ డిమాండ్

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 13) :** మండల పరిధిలో చింతపట్ల గ్రామములో పశువుల డాక్టర్ లేక .. పశు వైద్యశాల కొన్ని నెలల నుండి మూతపడింది. ప్రస్తుతం పశు వైద్యుడు ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందాడు. తర్వాత సదర్ వెటర్నరీ డాక్టర్ డిప్టేషన్ లో చింతపట్ల వైద్యశాలకు అడపాదడపా వస్తున్నారని రైతులు చెప్పారు.పశు వైద్యున్ని ఖాళీగా ఉన్న పోస్టుని వెంటనే భర్తీ చేయాలి.చింతపట్ల గ్రామంలో పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పశువైద్యుని వెంటనే పర్తి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నకుమల్ల కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా పశువుల వైద్యుడు ఉద్యోగరీత్య పదవి విరమణ పొందడంతో పోస్టు ఖాళీగా అయ్యిందని అన్నారు. వ్యవసాయం గిట్టుబాటు రాని వందలాదిమంది రైతులు దాని కనుగుణంగా అనుసంధానంగా పాడి పరిశ్రమను నమ్ముకొని రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. మదర్ డైరీ, ప్రవేట్ పాల బూతులు ఈ గ్రామంలో వేల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. వందలాది పశువులు, గేదెలు , మేకలు గొర్రెలు వివిధ రోగాలతో బారిన పడినప్పుడు పశువైద్యుడు లేక, వైద్యం కోసం ఇతర



గ్రామాల డాక్టర్ల కోసం పడి గాపులు కాస్తున్నారు. ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి ఆవులను గేదెలను కొనుగోలు చేసి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని వెటర్నరీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న పశువైద్యున్ని నియమించాలని రైతులందరూ కోరుతున్నారు.

**1 చింతపట్లలో పశు వైద్యశాల డాక్టర్ లేక మూతపడింది**

**2 అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నకుమల్ల కృష్ణ**



# విజయ్ క్రాంతి విలేకరికి.. పితృవియోగం

# అనారోగ్యంతో మృతి

## అంత్యక్రియలకు టిడబ్ల్యూజే యూనియన్ నాయకులు హాజరు






**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 13):.** యాచారం మండల విజయ క్రాంతి విలేఖరి చౌదర్పల్లి రాజు తండ్రి చౌదర్పల్లి ముత్యాలు కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం 4 గంటలకు మృతి చెందాడు. బుధవారం మండల పరిధిలో మాల్ స్వగ్రామంలో టి డబ్ల్యూ జె ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ, సభ్యులు బాబు, కొండ్రు శివ, పందిరి రామచందర్, రాఘవేందర్, నరేందర్ రెడ్డి, సుదర్శన్, శ్యాంసుందర్, సీనియర్ జర్నలిస్టులు, రాజకీయ నాయకులు ఆయన పార్థివదేయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విలేకరి రాజు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన మృతి పట్ల తీరని లోటని నేతలు పేర్కొన్నారు. జర్నలిస్టులు యూనియన్ తమ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.

# క్రియాశీలక సభ్యులుగా చేరండి - పార్టీని మరింత బలపేతం చేయండి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** చింతపల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో పర్యటన చేసి 100 సభ్యత్వాలు పూర్తి చేసిన తేదేడు గ్రామానికి చెందిన ధరణిపతి రమణ రావు. ఈ సందర్భంగా బిజెపి నాయకులకు క్రియాశీల సభ్యునిగా పార్టీ సభ్యత్వానికి దరఖాస్తు చేయగా బుధవారం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని మండలంలోని కార్యకర్తలు, నాయకులకు మీ రిఫరల్ ఐడి పైన 100 సభ్యత్వాలు సాధారణ సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యులుగా పార్టీకి దరఖాస్తు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. మండలంలో క్రియాశీలకంగా కార్యకర్తగా తయారైనప్పుడే పార్టీ మరింత బలోపేతానికి అవకాశం ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి భవిష్యత్తు ఉందన్న విషయాన్ని మనసులో పెట్టుకొని కార్యకర్తలు నాయకులు కసిగా పనిచేసే క్రియాశీలక సభ్యునిగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీ-య జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, భారతీయ జనతా యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ , చారి తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్లో వచ్చి బైకును ఢీకొట్టిన లారి

## - వ్యక్తికి తీవ్ర గాయాలు లిమ్స్ఆసుపత్రికి తరలింపు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** రాంగ్ రూట్లో వచ్చిన లారీ బైకును ఢీకొనడంతో బైకుపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో బత్తుల వెంకటేష్ తండ్రి బిక్షపతి 30 అను వ్యక్తి ఇబ్రహీంపట్నం నుండి ఖానాపూర్ కు తన బైక్ పై వెళుతుండగా మార్గమధ్యంలో సుచిరా బార్ దాటగానే రాంగ్ రూట్లో వస్తున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా లారీ నడిపి బైక్ పై వెళ్తున్న వ్యక్తికి టక్కరివ్వడం జరిగింది. లారీ ఢీకొనడంతో బైకు పై వెళ్తున్న వ్యక్తికి ఎడమ చేవి, చెంప భాగంలో




గాయాలయ్యాయి. గాయపడిన భత్తుల వెంకటేష్ ను చికిత్స కోసం ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

# ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన సిద్దిపేట ఏసీపీ, మరో ముగ్గురిపై కేసు నమోదు

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన సిద్దిపేట ఏసీపీతోపాటు మరో ముగ్గురిపై మధురానగర్ పోలీసస్టేషన్‌లో కేసు నమోదైంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్సై కాంతారావు తన సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి 11.30 గంటలకు మైత్రీవనం నుంచి ఎస్సార్‌నగర్ వైపునకు ఓ కారు వచ్చింది. ట్రాఫిక్ పోలీసులను చూసి డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తి పక్కసీటులోకి మారారు. ఇది గమనించిన మహిళా కానిస్టేబుల్.. ఎస్సై కాంతారావుకు తెలిపింది.ఆయన డ్రైవింగ్ చేసిన వ్యక్తిని బ్రీత్ అనలైజర్‌లో ఊదమని కోరగా.. ఊదనని చెప్పాడు. అప్పుడు ఎస్సై వద్దకు వచ్చిన సుమన్‌కుమార్



తాను సిద్దిపేట ఏసీపీనని, కేసు లేకుండా పంపాలని సూచించారు. కాంతారావు కుదరదనడంతో ఏసీపీ సుమన్‌కుమార్ ఆవేశంతో ఆయన్ను నెట్టడంతోపాటు కారులో ఉన్నవారం తా కలిసి న్యూసెన్స్ చేశారు. ఈ మేరకు ఏసీపీతోపాటు డ్రైవర్ ఎన్.జైపాల్‌రెడ్డి, కారులో ఉన్న ఎన్.శ్రీనివాస్, జి.వెంకట్‌రావుపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

తెలంగాణ శాసనసభ
గురువారం 14 నవంబర్ - 2024

## నేడు ఇబ్రహీంపట్నం మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** ఇబ్రహీంపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగించే కారణంగా విద్యుత్ సరఫరాలో గురువారం నాడు అంతరాయం కలుగునుందని విద్యుత్ ఏడీఈ సీతారాములు తెలిపారు. ఖానాపూర్, చర్ల పటేల్ గూడ,నేర్రపల్లి గ్రామాల రైతులకు, వ్యాపారులకు ,వినియోగదారులకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉ ంటుందని, కావున ప్రజలందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విద్యుత్ ఏడిఈ తెలిపారు.



**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ వట్టేవాగులో ఓ వ్యక్తి వేసిన గాలంకు చిక్కిన 10 కిలోల చేప...

## క్రీడలతో పాటు చదువులో ముందుండాలి
## వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, శాసనసభ న్యూస్ నవంబర్ 13 :** విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ముందుండాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం అనంతగిరిపల్లి సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, పాఠశాలల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం లిమ్స్ హాస్పిటల్ లో
# ఉచిత డయాబెటిక్ క్యాంప్

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 13 :** ఇబ్రహీంపట్నం లిమ్స్ హాస్పిటల్ లో ఉచిత డయాబెటిక్ క్యాంపు రెండు రోజులు నిర్వహించబడుతుందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. 14,15 తేదీలలో డయాబెటిక్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నం లీమ్స్ హాస్పిటల్ లో గురు, శుక్రవారం రెండు రోజులు ఉదయం 9:00 గంట నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు బీపీ,షుగర్ ,థైరియాడ్ ,మరియు, ఎలర్జీ వ్యాధులకు సంబంధించి డయాబెటిక్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం. దినేష్ ఇబ్రహీంపట్నం లిమ్స్ హాస్పిటల్ లో ఉచితంగా చూడబడనని, రక్త పరీక్షలకు 10 % డిస్కౌంట్ ఇవ్వబడునని తెలిపారు.
మిగితా వివరాల కోసం కింది నెంబర్స్ కి సంప్రదించండి.
7337555180
7337555181
7337555182
7675928772 లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం కోరారు.




## ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాంపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 13 :** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాంపల్లి మండల తాసిల్దార్ దేవాసింగ్, నాంపల్లి మండల అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణకుమారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరి ధాన్యం కేంద్రానికి వ్యవసాయ కల్లాల్లో ఆరబెట్టుకుని తేమ, తాలు, తరుగు లేకుండా ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో , ఏపిఎం వినోద్,నాంపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు జి ఇందిర, ఏవో మల్లేష్, ఏఈఓ విజయ్, సీసీ సత్యం,వి బి కే దీప,భవాని, గ్రామ శాఖ అధ్యక్షులు నాగ లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు మల్లేశ్వరి, యాదమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ దేవా సింగ్, ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తికి శాశ్వత పరిష్కారము

## - కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య





**తుర్కయంజాల్, శాసనసభ న్యూస్ నవంబర్ 13 :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు కమ్మగూడ శ్రీశ్రీ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కొరకు తన సొంత ఖర్చుతో వాటర్ ప్యూరీఫైర్ ఏర్పాటు చేయించి, విద్యార్థులకు అందరికీ ఉచితంగా షూ, బెల్టు పంపిణీ చేసిన స్థానిక కౌన్సిలర్,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడాలని, అన్ని రంగాలలో నిష్ణాతులు కావాలని, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిఈ బిక్షపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు తావు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఇరుగు రవి



**చండూర్ నవంబర్ 13 (శాసనసభ న్యూస్):** మునుగోడు ఎస్సై గా ఇరుగు రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై వెంకటేశ్వర్లు నల్గొండ జిల్లా కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై రవి కి పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది



**చండూర్ నవంబర్ 13 (శాసనసభ న్యూస్):** డీఎస్సీ నియమకాలపై విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు ధ్రువపత్రాలను పునఃపరిశీలించాలని నిర్ణయించింది. ఈ నెల 20, 21,22 తేదీల్లో సర్టిఫికెట్లను రీవెరిఫికేషన్ చేయనుంది. నకిలీ ధ్రువపత్రాలు పెట్టి కొందరు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగులు పొందినట్లు ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అభ్యర్థులకు విద్యా శాఖ సమాచారం ఇచ్చింది.

## గ్రేటర్ దిశగా కరీంనగర్ అడుగులు



**కరీంనగర్ టౌన్, శాసనసభ ప్రతినిధి :** కరీంనగర్ నలుదిశలా వేగంగా విస్తరిస్తూ గ్రేటర్ దిశగా అడుగులు వేస్తోందని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. 2041 వరకు పెరిగే జనాభాకు అవసరాలకు అనుగుణంగా కొత్తగా రూపొందిస్తున్న మాస్టర్‌ప్లాన్‌పై స్టేక్ హెూల్డర్స్ సమావేశాన్ని సుడా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి మున్సిపాలిటీలు మాత్రమే ఉన్నాయన్నారు. కొత్తగా హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయని తెలిపారు. దీనిపై త్వరలోనే సమావేశం నిర్వహిస్తామన్నారు.

### కుట్ర పూరితంగానే లగచర్ల దాడులు కుట్రదారులను విడిచిపెట్టేది లేదు

# మంత్రులు దుద్దిళ్ల, దామోదర

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ఫార్మా పరిశ్రమ ఏర్పాటుపై లగచర్లలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి వెళ్లిన కలెక్టర్, ఇతర అధికారులపై కుట్రపూరితంగా దాడులు చేశారని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా అన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడిలో గాయపడిన కొడంగల్ ఏరియా డెవల్‌పమెంట్ అథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డిని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్‌లోని ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని వెంకట్‌రెడ్డి ఇంటికి వెళ్లిన మంత్రులు.. ఆయన కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తారని, ప్రభుత్వ పరంగా వారు ప్రజల విజ్ఞప్తులను తెలుసుకునేందుకు వెళ్తే దాడులు చేస్తారా అని మండిపడ్డారు. అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలపాలన్నారు. కలెక్టర్ సహా అధికారులందరినీ గ్రామంలోకి తీసుకెళ్లి కుట్ర కోణంతోనే స్పష్టంగా దాడులకు పాల్పడినట్లు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు కూడా అర్థమైందన్నారు. దాడులకు పురమాహించిన వారిని వదిలి పెట్టేది లేదన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అమాయకులు, సామాన్యులపై కేసులు ఉ ండవని.. సీఎం ఇదివరకే ఈ విషయాన్ని స్పష్టం చేశారన్నారు. మంత్రి



దామోదర మాట్లాడుతూ.. కాంగ్రెస్ గత పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉందని, ఏనాడు అధికారులపై దాడులు, హింసకు పాల్పడకుండా నిరసనలు తెలిపామని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రోత్సాహంతోనే ఇది జరిగిందన్నారు. ఏదేమైనా భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రుల వెంట చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, ఇతర నేతలున్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల మీద జరిగిన దాడికి నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు ఉద్యోగుల జేఏసీ పిలుపునిచ్చింది. అధికారులపై జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారులు, కార్మికులు, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల



తరపున ఖండిస్తున్నామని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం టీజీవో భవన్‌లో మీడియాతో వారు మాట్లాడారు. దాడులకు పాల్పడిన దోషులను శిక్షించాలని కోరుతూ గురువారం అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద, హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకత్వంలో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని, భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేయాలని సూచించారు. దాడులు మరోసారి పునరావృతమైతే 10 లక్షల మంది ఉద్యోగులకు నాయకత్వం వహించే 206 ఉద్యోగ సంఘాల భాగస్వామ్యంతో ఉన్న జేఏసీ ఉద్యమ కార్యాచరణకు పిలుపునిస్తుందని హెచ్చరించారు. ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉద్యోగుల జేఏసీ, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్, ట్రెసా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ రెడ్డి, గౌతమ్.. సంఘం నేతలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారికి సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇదే విషయమై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ధర్నాలు చేయాలని వి.లచ్చిరెడ్డి నేతృత్వంలోని ఉద్యోగుల జేఏసీ ఓ ప్రకటన విడుదల చేసింది. అధికారులపై జరిగిన దాడిని ఖండించకపోగా కొందరు నాయకులు దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానమని లచ్చిరెడ్డి పేర్కొన్నారు. కాగా, కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడిని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. ఈ విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శశాంక్ గోయెల్, కార్యదర్శి జయేశ్ రంజన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి దాడులు.. అధికారుల విధులను ఏవిధంగానూ ఆటంక పర్చలేవని పేర్కొన్నారు. కాగా, పోలీస్ విధులపై మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యల్ని పోలీస్ అధికారుల సంఘం తప్పుబట్టింది. పదేళ్లు పరిపాలించిన వారికి పోలీస్ విధుల గురించి తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపీరెడ్డి అన్నారు. పోలీస్ విధుల్లో జోక్యం చేసుకోవద్దని, పోలీస్ వ్యవస్థను తప్పుపట్టే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు.

# నోట్ల సంచులు మోసే సంస్కృతి కాంగ్రెస్‌ది కాదు

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** నోట్ల సంచులు మోసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదని, బీఆర్‌ఎస్ నేత కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అది అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నా రు. బుధవారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ నేత హరీ



శ్‌రావు అనవసర ఆరోపణలు చేయడం తగదన్నా రు. టెక్నికల్ కారణాలతో రుణ మాఫీ ఆగిందని, ఈ నెలాఖరు వరకు మిగిలిన లబ్ధిదారులకు అందరికీ మాఫీ చేసి తీరుతామన్నారు. ఇచ్చిన హామీలు అమ లు చేయడానికి ఆర్థిక వనరులు ప్రధానమని, రాష్ట్రా న్ని లూటి చేసి ఖాళీ బీరువా అప్పగించి, రాచరిక పాలనతో ఆర్థిక సంక్షోభం తెచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పాదయాత్ర పేరుతో ప్రభుత్వంపై విమర్శలతో దాడులకు దిగడం సరికా దని, ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉందని హామీలు అ మలు చేసి తీరుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై గానీ, రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఉ నికి చాటుకునేందుకు బీఆర్‌ఎస్ నేతల విమర్శలు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవ న్ రెడ్డి ఉనికి చాటుకునేందుకే బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి విధానం మాను కోవాలని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆ ర్థిక మంత్రిగా బీఆర్‌ఎస్ సర్కారులో పనిచేసిన హ రీశ్ రావుకు విషయం తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోపే రూ. 18 వేల కోట్ల రుణ మాఫీ చేసిందనానరు. 2008-09లో దే శంలో ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత యూపీ సర్కారుకు దక్కిందన్నారు.